# హాలో... ఇలియానా!

## గోవా గుమ్మతో మాట్లాడే మహా ఛాన్స్



బేగంపేట్, న్యూస్‌లైన్:

**టా**లీవుడ్ డ్రీమ్ గర్ల్, గోవా ముద్దుగుమ్మ ఇలియానాతో మీరు మాట్లాడాలనుకుంటున్నారా..? ఆమె పర్సనల్ వీడియోలను చూడాలనుకుంటున్నారా..? అయితే ఎందుకింక ఆలస్యం. వెంటనే మీ మొబైల్ తీసుకోండి. 5244కు డయల్ చేయండి. లేదంటే www.youtu be.com-/ileanaofficiaకు లాగిన్ అవ్వండి. ప్రముఖ సినీ, మీడియా యూటీవీ సంస్థ 'యుటీవీ ఇంట్రాక్టివ్' పేరుతో నటి ఇలియానాపై ప్రత్యేక వెబ్‌వీడియోను రూపొందించింది. గురువారం బేగంపేటలోని ఐటీసీ గ్రాండ్ కాకతీయలో జరిగిన కార్యక్రమంలో యుటీవీ ఇంట్రాక్టివ్ సీఈవో మనీష్ అగర్వాల్‌తో కలిసి ఇలియానా ఈ వెబ్ వీడియో ఛానల్‌ను ప్రారంభించింది. సీఈవో మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ నెలకు రూ.10 చెల్లించి ఎయిర్‌టెల్ వినియోగదారులు తమ మొబైల్‌ల ద్వారా ఇలియానా వాయిస్ వినవచ్చని, వీడియోలు చూడవచ్చని తెలిపారు. ఇప్పటికే హిందీ నటుడు జాన్ అబ్రహంతో కలిసి ప్రత్యేక వెబ్ వీడియో ఛానల్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలో అన్ని భారతీయభాషల్లో ఇలాంటి ప్రయోగాలు చేస్తామని తెలిపారు. 'నన్ను అమితంగా అభిమానించే వారందరికీ మరింత దగ్గరయ్యేందుకు ఈ వెబ్ ఛానెల్ ఆరంభిస్తున్నా. నా చిన్ననాటి ముచ్చట్లు... తీపి గుర్తులు... అరుదైన ఫొటోలను ఇందులో ఉంచా. అంతేకాదు... నాతో మాట్లాడాలని తపించేవారి కోసం వాయిస్ బ్లాగ్‌లు, వాయిస్ చాట్‌లు ఉన్నాయి. ఫోన్ ద్వారా వీటిని వినవచ్చు. ఇక సినిమాల విషయానికొస్తే... త్వరలో జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి ఓ సినిమా చేసే అవకాశం ఉంది' అని ఇలియానా ముద్దుముద్దుగా చెప్పింది.